కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శనివారం 27 మే 2023 8 పేజీలు



## శ్రీవారి ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు వడివడిగా అడుగులు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి గంగుల

సూర్య కరీంనగర్ ప్రతినిధి



(వివరాలు 2లో)

# ఇసుక స్మగ్లర్ల ఇష్టారాజ్యం



- మర పట్టి సన్నని ఇసుక విక్రయం
- అందుకోసం విద్యుత్ చౌర్యం
- యదేచ్ఛగా అక్రమ రవాణా
- చోద్యం చూస్తున్న అధికారులు

**సూర్య జగిత్యాల**

ఇసుక స్మగ్లర్లు తమ వ్యాపారాన్ని మూడు టిప్పర్లు, ఆరు ట్రాక్టర్లుగా కొనసాగించడం కోసం బరిదెగిస్తున్నారు. గోదావరి పరివాహక గ్రామాల నుండి ఇసుక తీసుకువచ్చి డంపులుగా పోసి అందులో నుండి యంత్రాల ద్వారా ఇసుక మర పట్టి సన్నని ఇసుక తయారు చేసి విక్రయిస్తూ లక్షలు గడిస్తున్నారు. ఇందుకోసం విద్యుత్ మెయిన్ లైన్‌కు వైర్లు వేసి విద్యుత్ చౌర్యానికి సైతం పాల్పడు తున్నారు. జిల్లాలోని గోదావరి పరివాహక మండలం అయిన బీర్పూర్ పరిధిలోని చిన్న కోల్వాయి, చిత్రవేణి గూడెం, రేకుల పల్లి, కమ్మునూర్ గ్రామాల నుండి ఇసుకను తీసుకు వచ్చి బీర్పూర్ శాంతి స్తూపం సమీపంలో డంపులు గా నిలువ చేస్తున్నారు. రాత్రి వేళల్లో స్థంబాల నుండి వెళ్లే మెయిన్ లైన్ కు అక్రమంగా వైర్లు తగిలించి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ ఇసుక మర పట్టి సన్నని ఇసుక తయారు చేస్తున్నారు. ఈ ఇసుక ఇంటి నిర్మాణాల్లో ప్లాస్టరింగ్ కు ఎక్కువ (మిగతా 2లో)



## ప్రభుత్వానికి పార్టీకి కార్యకర్తలు వారధిగా పనిచేయాలి

రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

- కరీంనగర్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతాం
- భవిష్యత్ అంతా భారాసాదే
- కార్యకర్తలే పార్టీకి బలం
- భారాసా ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి

**సూర్య బ్యూరో - ఉమ్మడి కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్తూ ప్రభుత్వానికి - పార్టీకి కార్యకర్తలు వారధిగా పని చేయాలనీ రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజాశ్రీ గార్డెన్‌లో (మిగతా 2లో)



## కన్నుల పండుగగా శ్రీ మహాశక్తి దేవాలయ త్రయోదశ వార్షికోత్సవ వేడుకలు

- వార్షికోత్సవంలో పాల్గొన్న హంపి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ
- పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురిలో ముగ్గురు అమ్మవార్లతో శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాసరస్వతి దేవతా మూర్తులతో కొలువుదీరి మహిమాన్విత క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ మహాశక్తి దేవాలయ త్రయోదశ వార్షికోత్సవం శుక్రవారం అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. హంపి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామిజీ ఆధ్వర్యంలో ఉదయం శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు, లక్ష్మీ గణపతి, నవగ్రహ (మిగతా 2లో)





## జిల్లా ప్రగతి ప్రస్థానాన్ని చాటేలా వైభవోపేతంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

- జూన్ 2 నుంచి 22 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో కార్యక్రమాలు
- రోజు వారి కార్యక్రమాలకు సమన్వయ అధికారుల నియామకం
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**




రాజన్న సిరిసిల్ల జిల్లా దశాబ్ది ప్రగతితో పాటు తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని చాటేలా జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో వైభవోపేతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. వచ్చే నెల జూన్ 2 నుంచి 22 వరకు జిల్లాలో జరుగు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామల నుంచి జిల్లా స్థాయి వరకు.. ఏ రోజు ఏ కార్యక్రమం చేపట్టాలో, కార్యక్రమాలను సమన్వయం చేసే అధికారిని సూచిస్తూ, చేపట్టాల్సిన కార్యక్రమాల పై దిశానిర్దేశం చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రభుత్వ శాఖల అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామాలు, నియోజకవర్గాలు, జిల్లాల వారిగా చేపట్టాల్సిన (మిగతా 2లో)

# శ్రీవారి ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు వడివడిగా అడుగులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



వైఖానసం ఆగమ శాస్త్రం ప్రకారం... కరీంనగర్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. గత సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో భూకర్షణం కార్యక్రమాన్ని నిర్వహించగా...శుక్రవారం గోనివేదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. జూబ్లీహిల్స్ టిటిడి ఆలయ అర్చకులు సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో కొనసాగిన ఈ కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి గర్భాలయం నిర్మించే ప్రతిపాదిత స్థలంలో గోమాతను... గోదూడను... తీసుకువచ్చి... భూకర్షణంలో భాగంగా వెదజల్లిన నవధాన్యాల మొలకలను తినిపించి... గర్భాలయం నిర్మించే స్థలాన్ని శుద్ధి చేశారు. కలియుగంలో తన భక్తులను అనుగ్రహించి రక్షించేందుకు... శ్రీవారు ఏడు కొండల పై వెలిశాడన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ టిటిడి ఆలయ అర్చకులు సత్యనారాయణ చార్యులు శ్రీవారి భక్తులు ప్రతి సారి తిరుమల వెళ్లి స్వామి వారిని దర్శించుకోవడం వీలు కాదని భావించిన టిటిడి... భగవంతున్నే భక్తుల వద్దకు తీసుకు వెళ్ళే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందు కోసం ప్రతి రాష్ట్రంలో ఒక్కో శ్రీవారి ఆలయాన్ని నిర్మించేందుకు సంకల్పించిందన్నారు. ఇప్పటికే హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో టిటిడి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ఉన్నప్పటికీ... సియం కెసిఆర్... మంత్రి గంగుల కమలాకర్ చొరవతో... టిటిడి చరిత్రలో తొలిసారిగా... తెలంగాణలో హైదరాబాద్ తర్వాత 2వ ఆలయాన్ని కరీంనగర్ లో నిర్మిస్తుందన్నారు. నేడు కరీంనగర్ శ్రీవారి ఆలయం నిర్మించే స్థలంలో... వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం గోనివేదనం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, తోట రాములు, సుంకి శాల సంపత్ రావు,,గంప రమేష్, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, వంగల పవన్, నేతి రవి వర్మ, మిడి దొడ్డి నవీన్,ఉప్పు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వానికి -పార్టీకి కార్యకర్తలు వారధిగాపని చేయాలి

(మొదటి పేజి తరువాయి)

భారత రాష్ట్ర సమితి కరీంనగర్ నగర పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ అన్ని రంగాల్లో వివక్షతకు గురైందని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని.. సాధించకపోతే మన భవిష్యత్తు ఎలా ఉండేదో.. ఊహించుకోవడం కష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సమైక్యవాద పార్టీలకు స్థానం లేదని... తెలంగాణ వనరులను దోచుకెళ్లేందుకు మరోసారి కుట్ర జరుగుతుందని... పాదయాత్రల పేరుతో కొన్ని విష సర్పాలు తెలంగాణపై దాడి చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ కి ప్రతి కార్యకర్త అండగా నిలవాలని అన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యకర్తల చేతుల్లో ఉందని.. ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టతకు కష్టపడి పని చేయాలని అన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చిన కార్యకర్తలను పార్టీ కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన ఏకైక పార్టీ భారాస అని.. కెసిఆర్ పరిపాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండా అని మూడోసారి ప్రభుత్వ అధికారంలోకి వస్తుందని అన్నారు.

**- అభివృద్ధిలో అగ్రగామిగా కరీంనగర్**

సమైక్య రాష్ట్రంలో గత ప్రభుత్వాలకు కరీంనగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మనసు రాలేదని.. నిధులు లేక కరీంనగర్ అభివృద్ధి కుంటుపడిందని.. నగరంలో ఎక్కడ చూసిన గుంతల రోడ్లు, రోడ్ల మధ్యలో స్తంభాలు.ప్రజలంతా దుమ్ముదులితో అవస్థలు పడేవారని అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని.. ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని. కరీంనగర్ ప్రజల జీవన ప్రమాణాలు మెరుపడ్డాయని.. శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని.. చెరువులు కుంటలు మత్తడి దునుకుతున్నాయని అన్నారు.. 10 సంవత్సరాల కాలంలో కరీంనగర్ రూపురేఖలు మారిపోయాయి అని అన్నారు.. కరీంనగర్ ను పర్యాటక రంగంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మానే రివర్ ఫంటు తీగల వంతెన నిర్మాణాలతో కరీంనగర్ కు పర్యాటక శోభ సంతరించుకుందని అన్నారు.. తీగల వంతెన పనులు తుదుదశకు చేరుకున్నాయని జూన్ 17న ప్రారంభోత్సవం చేసుకుంటామని అన్నారు.. మానేరు రివర్ ఫ్రంట్ మొదటి దశ పనులు ఆగస్టు 15 వరకు పూర్తిచేస్తామని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు.. బారాస జిల్లా అధ్యక్షులు సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు.. మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు.. డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, పలువురు కార్పొరేటర్లు అనుబంధ కమిటీల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# సింగరేణిలో టీబీజీకేఎస్ చేతకాని సంఘం

**- బొగ్గు గనులను జాతీయం చేసింది నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం - ఐఎన్ టియుసి జాతీయ కార్యదర్శి బి.జనక్ ప్రసాద్**

సూర్య-గోదావరిఖని:



సింగరేణి కాలరీస్ లో గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని, చేతకాని కార్మిక సంఘం ఏదైనా ఉంది అంటే అది కేవలం టీబీజీకేఎస్ మాత్రమేనని ఐఎన్ టియుసి జాతీయ కార్యదర్శి, వెజ్ బోర్డ్ మెంబర్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి జిడికె-11 ఇంక్లైన్ గని పై ఐఎన్టీయుసీ ఆర్జీ-1 ఉపాధ్యక్షులు సదానందం అధ్యక్షతన, పిట్ కార్యదర్శి సంపత్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్ లో జనక్ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఉన్న బొగ్గు గని కార్మికులకు వేతన సవరణలో కార్మికుల ప్రయోజనాలను కాపాడి మెరుగైన వేతన సవరణ జరిగేలా చూడటంలో ఐఎన్ టియుసీ చురుకైన పాత్ర పోషించిందని వివరించారు. రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ గురించి, కాంట్రాక్ట్ కార్మికుల హై పవర్ కమిటీ వేతనాల గురించి సమావేశంలో మాట్లాడడం జరిగిందని, స్టాండర్డ్ డైజేషన్ కమిటీ లో నిర్ణయం తీసుకుంటామని కోల్ ఇండియా యాజమాన్యం చెప్పినట్లు తెలిపారు. ఐఎన్ టియుసి చొరవ తోనే అండర్ గ్రౌండ్ అలవెన్స్ 9 నుండి 11.25 కి పెరిగిందని, అండర్ గ్రౌండ్ అలవెన్స్, ఎల్టీసీ తదితర అనేక అలవెన్సులపై 25 శాతం పెంపుదల సాధ్యమైందని వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ప్రతిఘటించడమే కాకుండా చాలా వరకు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయించడంలో ఐఎన్ టియుసి పూర్తిస్థాయిలో పోరాడినట్లు చెప్పారు. బొగ్గు గనులను జాతీయం చేసిన ఘనత నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిది అయితే, నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాలు బొగ్గు గనులను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. మెరుగైన వేతన ఒప్పందం సాధించిన జాతీయ కార్మిక సంఘాలను తప్పుబట్టే తెలంగాణ బుగ్గని కార్మిక సంఘానికి రాబోయే ఎన్నికల్లో కార్మికులు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐఎన్ టియుసి కి ఆకర్షితులై దాదాపు 30 మంది యువ కార్మికులు యూనియన్ లో చేరగా వారికి జనక్ ప్రసాద్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి.ధర్మపురి, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జ్ వికాస్ కుమార్ యాదవ్ , సెంట్రల్ సెక్రెటరీ కృష్ణ, బ్రాంచ్ సెక్రెటరీలు సాగర్, నాగరాజు, శ్రీనివాస్, జగన్మోహన్, మహేష్ బాబు, శ్రీనివాస్, తాల్ల సంపత్, రాజేశం, అన్వేష్, శ్రీనివాస్ రెడ్డి, నహీం, భాస్కర్ రెడ్డి, పొన్నం సంపత్, మహిళా కో ఆర్డినేటర్ స్వప్న తదితరులతో పాటు కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక స్మగ్లర్ల ఇష్టా రాజ్యం

(మొదటి పేజి తరువాయి)

వాడతారు కావున జగిత్యాలకు తరలించి అమ్ముకుంటున్నారు. సన్నని ఇసుక ఒక ట్రాక్టర్ ట్రిప్పుకు సుమారు రూ 6000వరకు పలుకుతుండ టంతో వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా నడుస్తుంది. మండల కేంద్రంలోనే ఇంత బహిరంగంగా అక్రమ ఇసుక వ్యాపారం కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం. మరో వైపు రాత్రి వేళల్లో టిప్పర్ల ద్వారా ఇసుకను బీర్పూర్ మీదుగా నేరెళ్ల నుండి జగిత్యాలకు తరలిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారి పట్ల చర్యలు తీసుకోవడమే కాకుండా ఇసుక డంపులుగా పోసి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ యంత్రాల ద్వారా సన్నని ఇసుక తీసి అమ్ముకుంటున్న వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కన్నుల పండుగగా శ్రీ మహాశక్తి దేవాలయ త్రయోదశ వార్షికోత్సవ వేడుకలు

(మొదటి పేజి తరువాయి)

సహిత అనంత నాగేంద్ర స్వామి వార్లకు జగద్గురుల కరకములచే పంచామృతాభిషేకం జరిగింది. స్వస్తి పుణ్యా వాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండలం , లక్ష్మీ గణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమం, పూర్ణాహుతి , మంత్రపుష్పం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఇట్టి ప్రత్యేక పూజ హోమ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆయన సతీమణి బండి అపర్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి మాట్లాడుతూ శ్రీ మహాశక్తి దేవాలయ త్రయోదశ వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం, దేవాలయ ప్రాశస్త్యం నలుమూలల విస్తరించడం శుభకరమన్నారు. జ్ఞాన విజ్ఞాన ఉన్నతికి ఉత్తమ సాధన రంగాలైన ఆలయాల సర్వతో ముఖాభివృద్ధికి హిందువులంతా నిరంతరం కృషి చేయాలన్నారు. వేల సంవత్సరాల క్రితం మన పూర్వీకులు రమణీయమైన గుడులు, గోపురాలు నిర్మించారని, అద్భుతమైన శిల్పకళా వైభవం, ప్రపంచంలో ఎక్కడా లేని ఆధ్యాత్మిక సంపద, భారత దేశంలో ఉన్న దేవాలయాలు మన ధర్మానికి, సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మికతకు మనిషి పరివర్తనకు సంస్కార కేంద్రాలని, " దేహం - దేవాలయం", "జీవుడు - దేవుడు "అనే ఉపనిషద్వచనాలకు గల అర్థాన్ని తెలుసుకుంటే దేవాలయం విశిష్టత అర్థమవుతుందన్నారు. సామాన్యులకు మనసు నిలవడానికి భక్తి, విగ్రహారాధన ఎంతో ముఖ్యమన్నారు. మానవ హృదయాన్ని దేవాలయంగా సత్యాలయంగా, ధర్మాలయంగా రూపొందించడానికి దేవాలయం అత్యవసరమని, ఆలయాలు మానవాత్మను జాగృతం చేసే మాతృ నిలయాలన్నారు. అనంతరం సాయంత్రం వేళ సుహాసినిలచే సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్రనామ పారాయణం చేపట్టారు.శ్రీ మహాశక్తి దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘునందన్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగిడి కృష్ణా రెడ్డి, కార్పొరేటర్లు బండ సుమ, కొలగాని శ్రీనివాస్, కచ్చు రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రగతి ప్రస్థానాన్ని చాటేలా వైభవోపేతంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

(మొదటి పేజి తరువాయి)



కార్యక్రమాల గురించి వివరించారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరినీ సమన్వయం చేసుకుంటూ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణం లో నిర్వహించి.. విజయవంతం చేయాలని సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో వచ్చే నెల జూన్ 2 నుంచి 22 వరకు చేపట్టనున్న కార్యక్రమాల వివరాలు జూన్ 2 వ తేదీ శుక్రవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల ప్రారంభం.రాష్ట్ర ఐటీ, పురపాలక, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖా మంత్రి కేటీఆర్ సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద గల అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పతాకావిష్కరణ చేసి దశాబ్ది ఉత్సవ సందేశాన్ని ఇస్తారు.జిల్లాలోని ముఖ్య ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణాల లోని ప్రధాన కూడళ్లను అలంకరిస్తారు.

# సెర్ప్ ఏపీఎం పై ఎంపీపీ ఆగ్రహం

**-కొనుగోలు కేంద్రాల అవినీతిపై సభలో రభస**

**-అవినీతి అధికారులపై ఫిర్యాదు చేస్తా**

**-ఉపాధి హామీపై దృష్టి సారించండి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవినీతి జరిగిందని తారుపల్లి సర్పంచ్ బైరం రమేష్ పూర్తి ఆధారాలను సభలో చూపించడంతో సెర్ప్ ఏపీఎం కనకయ్య పై ఎంపీపీ నూనేటి సంపత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ నూనేటి సంపత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ సమస్యల పట్ల ఆయా శాఖ అధికారులను నిలదీశారు.పలు అంశాలపై చర్చించారు.కొనుగోలు ప్రక్రియ పూర్తి అవుతున్న రైతులకు డబ్బులు జమ కావడం లేదనీ పందిళ్ళ ఎంపీటీసీ రావి సదానందం తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు.గత సంవత్సరంలో కొనుగోలు ప్రక్రియలో ఐకేపీ లో పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందని నిబంధనల విరుద్ధంగా 43 కిలోలతో కొనుగోలు చేసారని సర్పంచ్ బైరం రమేష్ ఆధారాలతో సభ లో ఎంపీపీ కి పిర్యాదు చేసారు. ఇదిలాపూర్ గ్రామానికి చెందిన సిద్ధం నరసయ్య అనే రైతు వరి ధాన్యం కొనుగోలులో అవినీతిని సభలో ఆధారాలతో సర్పంచ్ బైరం రమేష్ చూపించారు. దీంతో పలువురు సభ్యులతో పాటు ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. రైతుల ధాన్యం కాంటాలు వేసిన రైతులకు రసీదులు ఇవ్వడం లేదని, మండలంలో ఆయా గ్రామాల్లో నాణ్యతలేని సిమెంటుతో సీసీ రోడ్ల నిర్మాణం చేయడంతో అవి పగుళ్లు పడుతున్నాయని, అదేవిధంగా మండలంలో పేదల రేషన్ బియ్యాన్ని పట్టపగలే అమ్ముకుంటున్నారని అది పెద్దలకు వరంలా మారిందని, దానిని అరికట్టాలని మీర్జంపేట ఎంపీటీసీ గూడేపు జనార్దన్ రెడ్డి సభా దృష్టికి తీసుకువచ్చారు. కిష్టంపేటలో ఇప్పటివరకు కనీసం 30% వరి ధాన్యం కాంటాలు చేయలేదని, రైతులు మళ్లీ వర్షాకాలం పంటల సాగుకు సిద్ధమవుతున్నారని, రైతుల పెట్టుబడులకు ఇబ్బంది ఏర్పడిందని, రైతుల మొర ఎవరు పట్టించుకోవడంలేదని సర్పంచ్ కాసర్ల తిరుపతిరెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. అంగన్వాడి కేంద్రాలకు ఐదు సంవత్సరాల పిల్లలు రావడంలేదని, ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని సర్పంచులు కాసర్ల తిరుపతిరెడ్డి, బైరం రమేష్ ప్రశ్నించారు. మొట్లపల్లి లో రోడ్డు వెడల్పు రహదారి పనులు జరుగుతున్నాయని అధికారులు నూతన విద్యుత్తు లైన్లో ఏర్పాటు చేయాలని సర్పంచ్ గోనే శ్యాం కోరారు. కునారంలో ఒక వాడలో మంచినీటి సరఫరా కావడం లేదని వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా అందించాలని గ్రామ సర్పంచ్ డొంకెన విజయ సూచించారు.



గత సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసిన పనులు ఎందుకు కావడం లేదనీ, అధికారులు సమస్యలపై దృష్టి సారించడం లేదని, సర్వసభ్య సమావేశంలో హామీలు ఇవ్వడమే తప్ప పనులు చేయడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఎంపీపీ నూనెటి సంపత్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ఈజీఎస్ పనుల పై దృష్టి సారించి వినియోగించుకోవాలని, గ్రామాలలో ఉపాధి కూలీలకు పని కల్పించాలని ఆయన కోరారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో ఉపాధి కూలీలకు మంచినీటి, నీడ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి కి ప్రజా ప్రతినిధులు పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పీటిసి వంగల తిరుపతి రెడ్డి, ఎంపీడీఓ రామ్మోహన్, తహసీల్దార్ అనుపమ, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




## బర్రెకుంట చెరువు పైప్‌లైన్ పరిశీలన

**సూర్య మంథని**



మంథని మున్సిపల్‌పరిధిలోని అంబేద్కర్‌నగర్ సమీపంలోగల బర్రెకుంట చెరువుకు అను సందానమైన పైప్‌లైన్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ శుక్రవారం పరిశీలించారు. గత కొద్ది సంవత్సరాల క్రితం బర్రెకుంట చెరువును బన్నె చెరువు ద్వారా నీళ్లు నింపేందుకు పైప్‌లైన్ నిర్మాణం చేపట్టారు. అయితే ఆ పైప్‌లైన్ సక్రమంగా పనిచేయకపోవడంతో నీళ్ల తరలింపు సాధ్యం కాలేదు. ఈ విషయంపై జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఐబీ జేఈ తిరుపతితో కలిసి పరిశీలించారు. బర్రెకుంట చెరువులోకి నీళ్ల తరలింపుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.పైప్‌లైన్‌కు అవసరమైన మరమ్మత్తులు చేసి బర్రెకుంట చెరువుకు సైతం జలకళ సంతరించుకునేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మంథనిలోని అన్ని చెరువుల తరహాలోనే బర్రెకుంట చెరువు కూడా నీళ్లతో నిండి ఉండాలని ఆయన సూచించారు.

## ధాన్యం తరలింపులో రైతులకు ఇబ్బంది ఉండొద్దు

**జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**సూర్య మంథని**



ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం బస్తాల తరలింపులో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని రైస్ మిల్లర్లు సంపూర్ణ సహకారం అందించాలని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు శుక్రవారం మంథనిలోని ఏఎంసీ మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రైస్‌మిల్లర్లు సైతం సంపూర్ణ సహకారం అందించి ధాన్యం దించుకోవాలన్నారు.మిల్లుల్లో ధాన్యంనిల్వలు ఎక్కువైతే గోదాంలకు తరలించి నిల్వ చేయాలన్నారు. మంథనితో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లోని కేంద్రాల నుంచి ధాన్యం బస్తాలను మంథనిలోని గోదాంకు తరలించాలని, అలాగే వెంకటాపూర్ సమీప గ్రామాల కేంద్రాల నుంచి వెంకటాపూర్ గోదాంలో నిల్వ చేయాలని అధికారులను సూచించారు. ధాన్యం తరలింపు విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరు సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు

## పలువురిని పరామర్శించిన జడ్పీ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట, రాజాపూర్ గ్రామాల్లో పలువురుని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. బేగంపేట గ్రామానికి చెందిన బోగుజు సత్తయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా, మరియు ఇటీవల మృతి చెందిన జట్టవేణి మల్లేష్, శ్రీధర్ల కొమురయ్య కుటుంబాలను జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజాపూర్ గ్రామానికి చెందిన ఉగ్గే కుమార్ తండ్రి వెంకటయ్య ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందించడంలో ముందు ఉంటానని అన్నారు. జడ్పీ చైర్మన్ వెంట పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు

## తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు గా రాచ మడుగు వెంకటేశ్వర రావు

**సూర్య ముస్తాబాద్**

మండల కేంద్రానికి చెందిన రచమడుగు వెంకటేశ్వర్ రావు వేములవాడ లో జరిగిన ఎన్నికల్లో సిరిసిల్ల జిల్లా TUWJ ఉపాధ్యక్షుడు గా ఎన్నికయ్యారు. Ec మెంబర్ గా అబ్రవేని దేవేందర్ ను ఎన్నుకున్నారు. ఇలా నూతనంగా ఎన్నికైన రచమడుగు వెంకటేశ్వర రావు ను జిల్లాలో ఉన్న జర్నలిస్టులు అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైలరము శ్రీనివాస్ యాదవ్,క్యాషియర్ రైటర్ మహేష్ బాబు, శేకేర్, కిరణ్,రాజు,రవి,రాజేష్, దేవరాజు, శ్రీనివాస్, దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## అంటరాన్నితనాన్ని రూపుమాపాల్సిన బాధ్యత ఎమ్మెల్యేకు లేదా

**జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

**02 సూర్య మంథని**



మంథని నియోజకవర్గంలోని దళిత సామాజికవర్గానికి నాటి నుంచి నేటి వరకు బ్రాహ్మణీయ పాలనలో అవమానాలే ఎదురవుతున్నాయని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించారు. అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతున్న ఈ సమాజంలో కులాలు మతాలకు సంబందం లేకుండా కలిసి మెలిసి ఉంటున్న క్రమంలో కూడా మంథని దళిత కాలనీలోని దళితుల ఇండ్లలో ఏ కార్యం జరిగినా బ్రాహ్మణులు రాని దుస్థితి ఉందని ఆయన వాపోయారు. మంథని నియోజకవర్గంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన దుదిళ్ల కుటుంబ పాలనలో దళిత కాలనీపై చిన్నచూపే మిగిలిందని, ఇప్పటి వరకు ఏ ఇంటికి పురోహితులు రావడం లేదని, ఈ సమాజంలో మాదిగలు అంత ముట్టుకోని వారా అని ఆయన ప్రశ్నించారు. 40ఏండ్ల పాలనలో దుద్దిళ్ల కుటుంబం చేస్తున్న అన్యాయాలను, వ్యవహారశైలిని ప్రజలకు విమర్శిస్తుంటే నిత్యం తనను ఎంతో మంది తిడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటే దుద్దిళ్ల కుటుంబానికి వత్తాసు పలుకుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు ఇకనైనా ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ ఎంపీపీ కొండా శంకర్ జెడ్పిటిసి తగరం సుమలత మార్కెట్ కమిటీ చైర్మన్ అనంత రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ కౌన్సిలర్లు కాయిత సమ్మయ్య వికె రవి కుర్ర లింగయ్య శ్రీపతి బానయ్య నక్క నాగేంద్ర శంకర్ గుండా విజయలక్ష్మి పాపారావు వేల్పుల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు

## గీతా కార్మికునికి గాయాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన రంగు రాజేశం గౌడ్ (55) అనే గీతా కార్మికునికి తాడిచెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు జారీ పడగా గాయాలయ్యాయి. గురువారం సాయంత్రం పెగడపల్లి గ్రామ శివారులో తాడిచెట్టు పైనుంచి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి కార్మికులు గమనించి చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాల పాలైన రంగు రమేష్ గౌడ్ ను ప్రభుత్వం ఆదుకోవాలని తోటి గీతా కార్మికులు కోరారు.

## టిఎస్ఎస్ కళాకారుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్ పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం టిఎస్ఎస్ కళాకారుడు, మాజీ సర్పంచ్ కొండ్ర వెంకన్న గౌడ్, జర్నలిస్టు కొండ్ర సుకుమార్ గౌడ్ తల్లి కొండ్ర రాజమ్మ ఇటీవల మృతి చెందారు .విషయం తెలుసుకున్న పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. రాజమ్మ మృతి పట్ల తీవ్ర సంతాప వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులు మనో ధైర్యంగా ఉండాలని అన్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మాధారవేనశారద కుమార్ యదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరిసత్యనారాయణ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శంకేసి రవీందర్, సర్పంచ్ బుర్ర పద్మ శంకర్ గౌడ్, ఎంపిటిసి మారగొని కరుణ కుమారస్వామి గౌడ్, లక్కర్తిమల్లయ్య, ఇల్లందుల సంజీవ్, కొట్టే ప్రభాకర్, ఉదరి సదానందం, రాసకొండ లక్ష్మణ్ ,బొజ్జ రామూర్తి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జరిగే పోటీలలో పాల్గొనండి

**-అధికార ప్రతినిధి విలాస్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి సంవత్సరం జూన్ 02 వ తేది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా సింగరేణి నిర్వహిస్తుందని ఆర్జీ-3 ఏరియా అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పోద్దార్ తెలిపారు.ఈ సంవత్సరం ఆర్జీ-3, ఏపిఏ ఏరియాలలో నిర్వహించు వివిధ పోటీలను ఆయన ప్రకటించారు. 27వ తేది ఉదయం 9.00 గంటలకు ఉత్తమ క్వార్టర్లను ఎంపిక జరుగుతుందని, 29 వతేది సీఇఆర్ క్లబ్ రాణిరుద్రమదేవి క్రీడాప్రాంగణంలో సాయంత్రం 4.00 గంటలకు మహిళలకు, పిల్లలకు ఆటలపోటీలు ,5.00 గంటలకు పాటలు, డ్యాన్సులు, సాంస్కృతిక కార్యక్రమలు, వినోదకార్యక్రమాల సెలక్షన్ జరుగుతుందని, 31వ తేది సాయంత్రం 4.00 గంటలకు జీయం ఆఫీసు వద్ద మహిళ ఉద్యోగినులకు ఆటల పోటీలు ఉంటాయని తెలిపారు. విజేతలకు జూన్-2 వతేదిన జరిగే వేడుకలలో బహుమతులివ్వబడునని ఆయన తెలిపారు.

# శ్రీవారి ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు వడివడిగా అడుగులు

**- బీసీ సంక్షేమ పౌరవ సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**- మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట - హజ్ యాత్రికుల వాక్సినేషన్ కార్యక్రమంలో మంత్రి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే హజ్ యాత్రకు వెళ్ళే వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందని బీసీ సంక్షేమ పౌరవ సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని కళ్యాణి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో హజ్ యాత్రికులకు ఆరోగ్య పరీక్షలు, టీకా వేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ హజ్‌యాత్రకు వెళ్ళే యాత్రికులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. హజ్ ఎంతో పవిత్రమైందని, ఆర్థిక స్తోమత లేని వారికి సైతం ప్రభుత్వం యాత్రకు వెళ్లే ఏర్పాట్లు కల్పిస్తుందని



తెలిపారు. సర్వ మతాల వేదిక తెలంగాణఅని అన్నారు..మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని అమలులోను ప్రత్యేక చొరవతీసుకుంటుందని వెల్లడించారు. అల్లా దయతో దేశంలోని దెయ్యాలను తరిమికొట్టాలని అన్నారు. దేశంలోనే తెలంగాణ నేడు సురక్షితంగా ఉందంటే కారణం శాంతిభద్రతల పరిరక్షణఅని అన్నారు. దేశ, రాష్ట్ర ప్రజల సుభిక్షం కోసం సీఎం కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని అల్లాహ్‌ను ప్రార్థించండని పిలుపునిచ్చారు.అన్ని మతాల పండుగలను, వారి సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రాధాన్యతను ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వానిదేనని చెప్పారు. ఇందులో భాగంగానే తెలంగాణ నుండి హజ్ యాత్రకు వెళ్లే వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందన్నారు. కులమతాలకు అతీతంగా అభివృద్ధి కొనసాగుతుందని, అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రం దేశంలోనే



సుభిక్షంగా ఉందంటే కారణం సీఎం కేసీఆర్ శాంతి భద్రతలు అదుపులో ఉండటమే నన్నారు. హజ్ యాత్రికులకు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ఏ సమస్య వచ్చినా తమకు ఫోన్ 24/7 సంప్రదించాలని, తెలంగాణ ప్రభుత్వం తో పాటు, అవసరమైనచో సౌదీ అరేబియా ప్రభుత్వం తో కూడా మాట్లాడి ఎంత పెద్ద ఇబ్బందులు, సమస్యలు వచ్చిన వాటిని పరిష్కరిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు.. కో ఆప్షన్ సభ్యులు హజ్ కమిటీ మెంబర్ ఇర్ఫాన్ మహ్మద్, మైనార్టీ అధ్యక్షులు షౌకత్ అలీ, వాజీద్, అన్సారీ, సాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## నుస్తులాపూర్ రైతు వేదికలో అంగారిక టౌన్ షిప్ ప్రిబిడ్ సమావేశం

**- జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండంలోని నుస్తులాపూర్ గ్రామ రైతు వేదికలోఅంగారిక టౌన్ షిప్ ప్లాట్ల వేలం ప్రిబిడ్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ అంగారికాటౌన్‌లోని 75 ప్లాట్స్‌ను వేలం ప్రక్రియ ద్వారా అమ్మనున్న అయన తెలిపారు. వేలం పాటల్లో పాల్గొనే వారికి సందేహాలను నివృత్తి చేయడానికి నుస్తుల పూర్ రైతువేదికలో ప్రిబిడ్ సమావేశము శనివారం మే-27 ఉదయం 11 గంటలకు నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పేర్కొన్నారు. ప్రీ బిడ్ సమావేశానికి వేలంలో పాల్గొనదలచిన ఔత్సాహికులు, ప్రజలు హాజరై వేలం కార్యక్రమాన్ని గురించి తెలుసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**- టియుసిసి జాతీయ నాయకులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టియుసిసి జాతీయ నాయకులు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి, బండారి శేఖర్‌లు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికులకు ఉద్యోగం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీసవేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిళ పొట్టగొడుతున్న ప్రభుత్వం కాంట్రాక్టర్ లను బతికిస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కార్మికులకు 15,600 ఇవ్వాల్సి ఉండగా కేవలం 11వేలు ఇచ్చి మిగతా డబ్బులు కాంట్రాక్టర్ తింటున్నడని విమర్శించారు. పీఎఫ్ డబ్బులు పూర్తిస్థాయిలో వేయడం లేదని, ఈఎస్ఐ సౌకర్యం



కూడా సక్రమంగా అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడే ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ లో జాయిన్ అవ్వడం అభినందించారు. కార్మికుల సమస్యల కోసం రజిలేని పోరాటం చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టియుసిసి నాయకులు జి. ప్రశాంత్ కుమార్, బద్రి నేత, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట

**- రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**- బిటి రోడ్డు పునరుద్ధరణ పనులకు భూమి పూజ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రోడ్ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నగరంలో 14.5 కిలోమీటర్ల పరిధిలలోని వివిధ కారణాలతో ధ్వంస మైన బీటీ రోడ్డు పునరుద్ధరణ పనులకు 5కోట్ల 41లక్షలతో పనులు చేపడుతున్నట్టు రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి చౌరస్తాలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసిరోడ్డు పునరుద్ధరణ పనులకు మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు. ఈ





సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, మంచి నీటి పైపులైన్ల తవ్వకాలతో చాలాచోట్ల బీటీ రోడ్లు ధ్వంసం అయ్యాయని వాటి పునరుద్ధరణ పనులకు తెలంగాణ ప్రభుత్వం అడగగానే నిధులు కేటాఇంచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు వర్షాకాలం లోపు త్వరితగాతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు కార్పొరేటర్లు మేచినేని వేచినేని వనజ-అశోక్ రావు, నాంపల్లి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు అంజాత్, గౌతమ్ రెడ్డి, ఆర్ & బి ఈ ఈ సాంబశివరావు డి ఈ రవీందర్, ఏ ఈ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


